GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : సోమవారం- నవంబర్ 27-2023 పేజీలు : 4

డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు, విలేకరులు కావలెను.

విలేకరులు కావలెను.

Regd. No. 100/20

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365

యూనివర్సిటీలో తొక్కిసలాట..

- నలుగురి విద్యార్థుల మృతి..
- 64 మందికి గాయాలు..

టీ మీడియా, నవంబర్ 26,కొచ్చి: సైన్స్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీవార్షికోత్సవంలో అపశృతి చోటుచేసుకుంది. వార్షికోత్సవంలో తొక్కిసలాట జరిగి నలుగురు విద్యార్థులు దుర్మరణం చెందారు. దాదాపు 64 మంది విద్యార్థులు గాయపడ్డారు. గాయపడిన వారిలో నలుగురు విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉందని కేరళ ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ తెలిపారు. కొచ్చి యూనివర్సిటీ వార్షికోత్సవం సందర్భంగా యూనివర్సిటీ క్యాంపస్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో శనివారం రాత్రి ప్రముఖ గాయని నికితా గాంధీ మ్యూజికల్ షో ఏర్పాటు చేశారు.

మిగతా 2 లో

ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థిపై దాడి

టీ మీడియా, నవంబర్ 26,ఆస్ట్రేలియా : ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థిపై దాడి జరగడంతో ఆ విద్యార్థి కోమాలోకి వెళ్లిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. అయితే ఈ ఘటనకు కారకుడైన వ్యక్తి డిసెంబర్ 4వ తేదీన కోర్టులో హాజరుకానున్నాడు. నివేదిక ప్రకారం.. బాధిత విద్యార్థి (20) ఆస్ట్రేలియాలోని తాస్మానియా విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ డిగ్రీ చదువుతున్నాడు. నవంబర్ 5న తాస్మానియాలోని ఓ ప్రాంతంలో బెంజమిన్ డాడ్జ్ కాలింగ్స్ (25) అనే యువకుడు, భారత విద్యార్థి పై తీవ్రంగా దాడి చేశాడు. ఈ దాడిలో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. తీవ్రంగా

మిగతా 2 లో

మహానందిలో భక్తిశ్రద్ధలతో ... కోటి దీపోత్సవం జ్వాల తోరణం

టీ మీడియా, నవంబర్ 26, మహానంది: మహానంది పుణ్య క్షేత్రంలో ఆదివారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని వైభవంగా జ్వాలతోరణం కోటి దీపోత్సవం కార్యక్రమం ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి, ఆధ్వర్యంలో పాలక మండలి సభ్యులు సతీసమేతంగా కార్తీక పౌర్ణమిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వీరి చేత ఆలయ ప్రధాన అర్చకులు అర్జున శర్మ, వేద పండితులు రవిశంకర్ అవధాని బృందం వేదోక్తంగా మహానందీశ్వర స్వామి వారి గర్భగుడిలో గణపతి పూజతో

మిగతా 2 లో

'కత్తి ఆంధ్రావాళ్ళదైతే.. పొడిచేది తెలంగాణ వాళ్లే'...

జగిత్యాల సభలో కాంగ్రెస్‌పై మండిపడ్డ కేసీఆర్

టీ మీడియా, నవంబర్ 26, జగిత్యాల :తెలంగాణ ఎన్నికల వేళ జగిత్యాల ప్రజా ఆశీర్వాదసభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. మంచి ఏ రోజైనా మంచే అయితది, చెడు ఎప్పటికైనా చెడే అవుతదన్నారు. దేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియ ఉన్నప్పటికీ అవసరమైనంత పరిణితి రాలేదన్నారు సీఎం కేసీఆర్. ఎన్నికల్లో ఓటేసేందుకు ప్రజలు ఆగమాగం కావొద్దని ధైర్యాన్నిచ్చారు. నియోజకవర్గంలో ఎవరినైతే గెలిపిస్తారో రాష్ట్రంలో అదే ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. ప్రజలు జాగ్రత్తగా అన్ని విషయాలను దృష్టిలో ఉంచుకొని ఓటు వేయాలన్నారు. సమాజం, పేద ప్రజల పట్ల అభ్యర్థులకు ఉన్న పరిజ్ఞానాన్ని చూసి నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. తెలంగాణ సాధించడం కోసం పుట్టిన జెండా గులాబీ జెండా అన్నారు.కాంగ్రెస్ 50ఏళ్ల పాలనకు, బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనకు తేడా ఏంటో ఒకసారి గుర్తించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టింది కాంగ్రెస్ అంటూ గతాన్ని గుర్తుచేశారు. కరెంట్, మంచి నీళ్లు, సాగునీరు లేక తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. దుబాయ్ వంటి దేశాలకు వలసలు పోయి బ్రతికామన్నారు. చేనేత కార్మికులు, రైతులు ఉరి వేసుకొని ఆత్మహత్యలు చేసుకున్నారు. గతంలో కాంగ్రెస్‌ను నమ్మి పొత్తు పెట్టుకున్నాం. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి వచ్చి తెలంగాణ ఇచ్చేందుకు సహకరించలేదు. తెలంగాణను ఆంధ్రావాళ్ల కంటే కూడా కాంగ్రెస్ పార్టీయే ఎక్కువగా ముంచిందని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ అప్పట్లో గట్టిగా నిలబడి ఉంటే మనకు ఇలాంటి దుస్థితి వచ్చేది కాదని హితవుపలికారు.కాలువల్లో బురద కూడా లేని పరిస్థితి నుంచి నేడు నిండు కుండలా నీళ్లు నిండిన పరిస్థితి కనిపిస్తోందన్నారు. రైతులు మోటార్లు పెట్టుకుంటే వాటిని పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లేవాళ్లని కాంగ్రెస్ పాలనను ఎండగట్టారు. వరద కాలువలకు నాలుగు తూములు పెట్టి పంట పొలాలకు నీళ్లు అందించే గతి కూడా లేదన్నారు. కానీ నేడు సస్యశ్యామలంతో తెలంగాణ పచ్చగా ఉందన్నారు. కత్తి ఆంధ్రవాళ్ళదైతే పొడిచేది తెలంగాణ వాళ్లే అంటూ తీవ్రంగా తెలంగాణ కాంగ్రెస్ నేతలను విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు నోరు మెదపని కారణంగా దాదాపు 6దశాబ్దాలు తెలంగాణ వెనుకబాటుకు గురైందన్నారు.

ఈవీఎంల పరిశీలన పూర్తి..

కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎన్నికలకు సర్వం సిద్ధం



టీ మీడియా, నవంబర్ 26, హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం పీక్ స్టేజ్‌కు చేరింది. సరిగ్గా మరో ఐదు రోజుల్లో ఎన్నికల పోలింగ్ జరగబోతోంది. మరోవైపు పోస్టల్ బ్యాలెట్లకు సంబంధించి గందరగోళం కొనసాగుతోంది. పోస్టల్ బ్యాలెట్ సమస్యపై పలు చోట్ల ఉద్యోగులు ఆందోళనకు కూడా దిగారు.తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు గానూ దాదాపు 3 లక్షల మంది ఎలక్షన్ డ్యూటీలో ఉండగా, లక్షా 60 వేల మందికి మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం ఆమోదం తెలిపింది. అందులో 56 వేల మంది ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారు. నవంబర్ 29వ తేదీ లోపు మరో లక్ష మంది ఎలక్షన్ సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అయితే.. ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు ట్రైనింగ్‌లో చెప్పింది ఒకటైతే, గ్రౌండ్ లెవల్?లో పోస్టల్ ?బ్యాలెట్ ప్రక్రియ మరోలా జరుగుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇదిలావుంటే, ఈ సారి అంగన్?వాడీలకు కూడా ఈసీ ఎన్నికల విధులు అప్పగించింది. వారికి సొంత పోలింగ్ స్టేషన్ల పరిధిలో కాకుండా ఇతర పోలింగ్? కేంద్రాల్లో విధులు కేటాయించారు ఎన్నికల సంఘం అధికారులు. దాంతో ఈ ఎన్నికల్లో దాదాపు 30 వేలకు పైగా అంగన్?వాడీలు, ఇతర సిబ్బంది తమ పోస్టల్? బ్యాలెట్ వినియోగించుకోలేక పోతున్నారనే ప్రచారం జరుగుతోంది.పోలింగ్ విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ అవకాశం ఉంటుంది. ఎన్నికల విధుల్లో ఎక్కువగా టీచర్లు, పలు శాఖల ఉద్యోగులు పాల్గొంటారు. అయితే.. వారికి సరిపడా పోస్టల్ బ్యాలెట్ పత్రాలు లేకపోవడంతో పోలింగ్ సిబ్బందిలో ఆందోళన వ్యక్తం అవుతోంది. పోస్టల్ బ్యాలెట్ల గందరగోళం వ్యవహారం.. ఎన్నికల ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు.పరిస్థితులను బట్టి కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంపై ప్రత్యేకంగా దృష్టి సారించిందన్న తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ తెలిపారు. అందులో భాగంగా ప్రత్యేక పరిశీలకుల ద్వారా పర్యవేక్షణ జరుగుతోందని స్పష్టం చేశారు. పోలింగ్ ఏర్పాట్లు సహా ఎన్నికల సంబంధిత అంశాలపై సీఈవో వికాస్ రాజ్ వివరించారు. ఇప్పటికే హోం ఓటింగ్ పూర్తి అయిందని ఆయన తెలిపారు. ఫెసిలిటేషన్ సెంటర్లలో ఒక లక్ష 31 వేల ఉద్యోగులు, 35వేల మంది పోలీసులు, వెయ్యికి పైగా నాన్ గవర్నమెంటు ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు సీఈవో వెల్లడించారు. మొత్తం లక్ష 65వేల పోస్టల్ బ్యాలెట్ ఆమోదం తెలిపామన్న ఆయన, ఇప్పటి వరకు 95వేల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. అలాగే హోం ఓటింగ్ ద్వారా 26వేల మంది ఓటింగ్ పూర్తి చేసుకున్నారన్నారు.అలాగే రాష్ట్రంలో ఎన్నికల ఉల్లంఘన కింద భారీ ఎత్తున నగదు దొరుకుతోందని అన్నారు. ఆదివారం మధ్యాహ్నం వరకు రూ. 709 కోట్ల సీజ్ చేశామన్నారు. అందులో రూ. 290కోట్ల వరకు నగదు ఉందన్నారు. రాష్ట్రంలో మొదటిసారి మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉందన్న సీఈవో ఓటర్ల నిష్పత్తి 1000:1002 గా ఉన్నట్లు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 35,655 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఇందుకోసం 59,779 బ్యాలెట్ యూనిట్లను వాడుతున్నట్లు వికాస్ రాజ్ తెలిపారు. %జుఎవీ% ల పంపిణీకి సిద్ధంగా ఉన్నామన్న సీఈవో, 54లక్షల 13వేల %జ్రూ×జ% ప్రింటింగ్ పూర్తి అయిందన్నారు. పంపిణి జరుగుతుందన్నారున్నారు. ఓటర్ ఐడెంటీ కార్డులు బూత్ లెవ్ అధికారుల ద్వారా ఇంటింటికి పంపిణి జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేశామన్న సీఈవో వికాస్ రాజ్, మొత్తం 2,290 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని తెలిపారు. ఇందులో 221 మహిళా అభ్యర్థులు ఉన్నారన్నారు. మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక పోలింగ్ బూతులు ఏర్పాటు చేశామని సీఈవో తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో నాలుగు, హైదరాబాద్ జిల్లాలో 14, ఒక్కో జిల్లాలో ఒక్కొకటి చొప్పున ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12వేల క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్న ఆయన, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో %జజుఎ%, వెబ్ కాస్టింగ్ ఉంటుందన్నారు. లా అండ్ ఆర్డర్ ను పకడ్బందీ గా ఉండేలా పోలీసులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ పోలింగ్ నిర్వహించేందుకు 45వేల తెలంగాణ పోలీసు విధుల్లో ఉన్నారని, 196 కేంద్ర బలగాలు వచ్చాయి, ఇతర రాష్ట్రాల నుంచి 24వేల హోం గార్డ్స్‌లను కూడా విధుల్లోకి తీసుకున్నామన్నారు.దివ్యాంగులు, వృద్ధులు ఓటే వేసేందుక అన్ని చర్యలు తీసుకున్నామన్న సీఈవో.. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వీల్ చైర్, ఒక సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఇప్పటికే 80వేల వీల్ చైర్లను అయా జిల్లాలకు పంపామని తెలిపారు. పోలింగ్ సమాయానికి 48 గంటల నుంచే తెలంగాణ వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని సీఈవో తెలిపారు. 48 గంటల ముందే స్థానికేతరులు అయా ప్రాంతాలను విడిచి బయటకు వెళ్లిపోవాలన్నారు. సైలెంట్ పీరియడ్ లో %జ%, సోషల్ మీడియా ప్రకటనలకు అనుమతి లేదన్నారు.

8 వేల మంది రైతులు ఆత్మహత్య

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

టీ మీడియా, నవంబర్ 26,హైదరాబాద్ : బీఆర్ఎస్ పాలనలో 8 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఆందోల్‌లో కాంగ్రెస్ నిర్వహించిన విజయభేరి సభలో ఆయన పాల్గన్నారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆదాయమంతటినీ కేసీఆర్ కుటుంబం దోచుకుంటోందని ఆరోపించారు. "ల్యాండ్, సాండ్, మైన్స్, వైన్స్ అంతా కేసీఆర్ కుటుంబం చేతిలోనే ఉంది. ధరణి పోర్టల్‌ను గుప్పిట్లో పెట్టుకుని పేదల భూములను గుంజుకున్నారు. పరీక్ష పేపర్ల లీక్ వల్ల ఎంతో మంది యువత నష్టపోయారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగింది. ఈ పదేళ్లలో బీఆర్ఎస్ ఏం చేసిందో కేసీఆర్ చెప్తారా? దొరల సర్కార్‌కు, ప్రజల సర్కార్‌కు మధ్య తేడా ఏంటో మేం చెప్తున్నాం, చూపిస్తాం. ఆరు గ్యారంటీలు అమలు చేసి ప్రజల పాలనను చూపిస్తాం. తొలి కేబినెట్ సమావేశంలో ఆరు గ్యారంటీలపై సంతకం పెడతాం. ప్రధాని మోడీ నాపై 24కేసులు పెట్టారు. నా ఎంపీ సభ్యత్వం రద్దు చేసి ఎంపీల క్వార్టర్స్ నుంచి పంపించి వేశారు. అవినీతిపరుడైన కేసీఆర్‌పై మాత్రం ఒక్క కేసు కూడా లేదు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య మంచి స్నేహం ఉంది. ఢిల్లీలో మోడీకి కేసీఆర్ సహకరిస్తారు, తెలంగాణలో కేసీఆర్‌కు మోడీ సాయం చేస్తారు. రాష్ట్రంలో కేసీఆర్ తన కుటుంబానికి మాత్రమే మేలు చేసుకుంటారు" అని రాహుల్‌గాంధీ విమర్శించారు.

నిర్మల్ బొమ్మలకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు తీసుకొస్తాం

ప్రధాని మోడీ

టీ మీడియా, నవంబర్ 26, నిర్మల్ : రాష్ట్రంలోనే నిర్మల్ కొయ్య బొమ్మలకు ఎంతో ప్రత్యేకత ప్రతిష్ట ఉన్నప్పటికీ సరైన ఆదరణ లేదని, తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడితే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చే విధంగా పరిశ్రమలు తీర్చిదిద్దుతామని దేశ ప్రధాని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని క్రషర్ గ్రౌండ్ వద్ద బిజెపి సకల జనుల విజయ సంకల్ప సభలో మోడీ ప్రసంగిస్తూ, దేశ ప్రజల అభ్యున్నతి కొరకు బిజెపి ఆరాటపడుతుంటే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తన కుటుంబ సభ్యుల అభ్యున్నతి కొరకు ఆరాటపడుతున్నారని ఆరోపించారు. దేశంలోనే అత్యంత అవినీతి రాష్ట్రంగా తెలంగాణ ఉందని, ధరణి పేరిట కెసిఆర్ కుటుంబం రాష్ట్రంలోని విలువైన భూములను భూ కబ్జాలు చేస్తూ అందినంత డబ్బులను దండుకొని పబ్బం గడుపుకుంటుందని దుయ్యబట్టారు. అవినీతి ప్రభుత్వం కావాలో ప్రజలకు సుస్థిరత ప్రభుత్వం కావాలో ఈ ప్రాంత ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. 2024పార్లమెంట్ ఎన్నికల్లో తిరిగి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాయడం రావడం ఖాయం అందుకు అనుగు ణంగా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి సర్కార్ను అధికారంలోకి తెస్తే డబ్బులు ఇంజన్ సర్కార్తో ఎన్నో అభివృద్ధి పనులు సాధించు కోవచ్చు అని ప్రజలకు సూచించారు. ఈ ఎన్నికల్లో బిజెపి తరఫున పోటీ చేస్తున్న నిర్మల్. ముధోల్ ఖానాపూర్ నియోజకవర్గ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించే విధంగా సభకు వచ్చిన ప్రజలు ప్రతి ఇంటికి వెళ్లి తమ కుటుంబ సభ్యులను ఓటు విచ్చే విధంగా ప్రార్థించాలని తనకు సభ ముఖంగా హామీ ఇవ్వాలని ప్రజలను కోరగా అందుకు ప్రజలు తమ వద్ద ఉన్న సెల్ ఫోన్లతో లైట్ వేసి చేతులెప్పి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి. బిజెపి జిల్లా అధ్యక్షుడు అంజి కుమార్ రెడ్డి. బిజెపి నాయకులు అల్జాపూర్ శ్రీనివాస్. బిజెపి అభ్యర్థులు మహేశ్వర్ రెడ్డి రామారావు పటేల్ రాథోర్ రమేష్ పాయల శంకర్ లు పాల్గొన్నారు

అబద్ధాలు చెప్పడంలో... కేసీఆర్, కేటీఆర్ నెంబర్ వన్

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

టీ మీడియా, నవంబర్ 26, నారాయణపేట జిల్లా : దేశంలో అబద్ధాలు మాట్లాడడంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన తనయుడు కేటీఆర్ నెంబర్ వన్ అని అంతటి అబద్ధాలు మరెవరు మాట్లాడారని కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఐదు గ్యారంటీలను అమలు చేస్తుందని అన్నారు .గత ప్రభుత్వం ఆరు గంటలు కరెంటు ఇస్తుంటే తాము అధికారంలోకి వచ్చాక 24 గంటల కరెంటు అందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద 167 వ జాతీయ రహదారిపై కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి వాకిటి శ్రీహరికి మద్దతుగా జరిగిన రోడ్ షోలో కర్ణాటక మంత్రి బోసరాజు తో కలిసి ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ్మి నీ బొమ్మిని చేయడంలో కేసీఆర్ దిట్ట అన్నారు. కర్ణాటకలో కరెంటు కష్టాలంటూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో దుష్ప్రచారం చేస్తూ బదనాం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. గతంలో ఇచ్చే ఆరు గంటల కరెంటు నుండి నేడు 24 గంటల కరెంటు అందిస్తున్నామని చెప్పారు. ధైర్యం ఉంటే కర్ణాటక కు వచ్చి చూసుకోవాలని ఆయన కేసీఆర్ కేటీఆర్ లకు సవాల్ విసిరారు. కాంగ్రెస్ బిజెపి మోసపూరిత వాగ్దానాలను నమ్మకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మక్తల్ లో బలహీన వర్గాలకు చెందిన వాకిటి శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గవినోళ్ళ

బాలకృష్ణారెడ్డి ,జి.గోపాల్ రెడ్డి,ప్రశాంత్ కుమార్ రెడ్డి, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, నాగరాజుగౌడ్, కొత్తకోట సిద్ధార్థ రెడ్డి ,జి. రవికుమార్ యాదవ్, జి .లక్ష్మారెడ్డి,మాన్వి రామారావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలో ఒక్క అభివృద్ధి జరగలేదు

సీఎల్పీ నేత భట్టి

టీ మీడియా, నవంబర్ 26, వేంసూరు : గత పది సంవత్సరాల నుండి బీఆర్ఎస్ హాయంలో ఒక్క అభివఅద్ధి జరగలేదు.. పందిక్కొక్కుల్లాగ దోపిడీ చేసి తెలంగాణ సంపదను దోచుకున్నారని సీఎల్పీ నేత భట్టి మండిపడ్డారు.ఖమ్మం జిల్లా వేంసూరు మండలం మర్లపాడు సెంటర్‌లో కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సత్తుపల్లి శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్‌కి కంచుకోట అని అన్నారు. డాక్టర్ రాగమయి దయానంద్ లు ప్రజా సేవ చేసిన నాయకులని తెలిపారు. కొంతమంది పారిశ్రామిక వేత్తలు సంచులతో డబ్బులు వెదజల్లి విచ్చలవిడిగా చేస్తుందని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్, తెలుగుదేశం హయాంలో మాత్రమే అభివఅద్ధి జరిగిందని భట్టి విక్రమార్క అన్నారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరూ భారీ మెజారిటీతో గెలుపొందనున్నారు..ప్రభుత్వం మనమే ఏర్పాటు చేస్తున్నామని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వం రుణమాఫీ చెయ్యలేదని.. కేసీఆర్ కి బుద్ధి ఉందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రైతుకు ఎకారానికి రూ.15000 ఇస్తాం.. బోనస్ గా 500, రైతుకూలీలకు 12000 ఇస్తామన్నారు. అంతేకాకుండా.. ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తామని తెలిపారు. ఫీజు రీఎంబర్స్ మెంట్ విద్యార్థులకు ఇస్తాం.. నిరుద్యోగం లేకుండా చేస్తామన్నారు. ఇవే కాక.. 200 యూనిట్లు కరెంట్ ఉచితంగా ఇస్తామన్నారు. ఈ మీటింగ్ లో తుమ్మల నాగేశ్వర రావు, సత్తుపల్లి కాంగ్రెస్ నియోజక అభ్యర్థి డాక్టర్ రాగమయి దయానంద్ లు పాల్గొన్నారు.

తమిళనాడులో జోరుగా వర్షాలు .

కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం

టీ మీడియా, నవంబర్ 26,చెన్నై: ద్రోణి, ఉపరితల ఆవర్తనం, ఈశాన్య రుతుపవనాల కారణంగా తమిళనాడులోని పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గడచిన 24 గంటల్లో పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. కడలూరు, తిరునల్వేలి, మైలదుత్తరై, పెరంబలూరు, విల్లుపురం జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది. కడలూరు జిల్లాలో సెథియతోపె ప్రాంతంలో 17 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.దక్షిణ థారు లాండ్ ను ఆనుకుని దక్షిణ అండమాన్ సముద్రం పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. దీని ప్రభావంతో రేపు (నవంబరు 27) దక్షిణ అండమాన్ సముద్రం, దానిని ఆనుకుని ఆగేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ నవంబరు 29 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వివరించింది. దీని ప్రభావం ఏపీపై అధికంగా ఉండే అవకాశం ఉందని ప్రైవేటు వాతావరణ సంస్థల వాతావరణ నమూనాలు వెల్లడిస్తున్నాయి.

బీఆర్ఎస్ అంటే స్కీంలు..కాంగ్రెస్ అంటే స్కాంలు

మంత్రి జగదీష్ రెడ్డి

టీ మీడియా, నవంబర్ 26, సూర్యాపేట : బీఆర్ఎస్ అంటే స్కీంలు..కాంగ్రెస్ అంటే స్కాంలు అని సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వెంల మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మంత్రికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ను నమ్మితే కరెంట్ ఖతమే అన్నారు. దామోదర్ రెడ్డి పాలనలో మూడు కొట్లాటలు ఆరు కేసులు తప్పా.. గ్రామాలు, పట్టణంలో జరిగిన అభివృద్ధి శూన్యమని పేర్కొన్నారు. ఆఖరి సారి అంటూ కొంగ జపం చేస్తున్న వారికి ఓటేస్తే భవిష్యత్తు నాశనమేనని స్పష్టం చేశారు. జగదీష్ రెడ్డి ఏమీ చేయలేదు అంటున్న దామోదర్ రెడ్డి బీఆర్ఎస్ పాలనలో సూర్యాపేటలో జరిగిన అభివృద్ధి పై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. సూర్యాపేటలో మూడోసారి నన్ను ఆశీర్వదిస్తే 25 వేల వు మంది యువతీ యువకులకు ఉపాధి కల్పన లక్ష్యంగా, డ్రై పోర్ట్ ఇండస్ట్రియల్ పార్క్ తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఐటీ పరిశ్రమను కూడా 3000 ఉద్యోగులతో విస్తరింజేస్తామన్నారు. డ్రై పోర్ట్ నిర్మాణంతో సూర్యాపేట రూపురేఖలే మారిపోతాయని అన్నారు. మీ బిడ్డగా మరోసారి ఆశీర్వదించాలని మంత్రి కోరారు.

ఆయన వచ్చి బిర్యాని, పాన్ తిని వెళ్లిపోతారు..

తెలంగాణకు చేసేదేమి ఉండదు

ఎమ్మెల్సీ కవిత

టీ మీడియా, నవంబర్ 26, బోధన్ : కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చుట్టపు చూపులా బోధన్ వచ్చి తిరిగి హైదరాబాద్ వెళ్లి బిర్యాని, పాన్ తిని ఢిల్లీకి వెళ్లిపోతారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు. ప్రతిసారి ఇలానే తెలంగాణ ఆతిథ్యాన్ని స్వీకరించి బిర్యాని తిని వెళ్లిపోవాలని సూచించారు. గాంధీ కుటుంబానికి అవసరమైనప్పుడల్లా తెలంగాణ అండగా నిలిచిందని, కానీ వాళ్లు ప్రతిసారి తెలంగాణను మోసం చేశారని మండిపడ్డారు. బోధన్ నియోజకవర్గంలోని నవీపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే షకీల్‌ఖ మద్దతుగా నిర్వహించిన రోడ్ షో లో పాల్గొని మాట్లాడారు. వందలాది మంది యువతను కాంగ్రెస్ పార్టీ బలితీసుకుందని, ప్రత్యేక తెలంగాణ ఆలస్యం కావడంతో అనేక మంది ఆత్మబలిదానాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి ఉన్నప్పుడు ఎప్పుడూ శాంతి భద్రతల సమస్య, కర్ఫ్యూలు, మతకల్లోలాలు ఉండేవని, కానీ గత పదేళ్ల సీఎం కేసీఆర్ పాలనలో ఒక్క శాంతి భద్రతల సమస్య రాలేదని వివరించారు. ప్రస్తుతం తెలంగాణ ప్రశాంతంగా ఉందని, ప్రజలు ప్రశాంతగా జీవిస్తున్నారని చెప్పారు. ప్రశాంతగా ఉన్న తెలంగాణలో చిచ్చుపెట్టాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. మంచి వాళ్లను ఎన్నుకుందామా లేదా ముంచేవాళ్లను ఎన్నుకుందామా అన్నది ప్రజలు ఆలోచించాలని కోరారు. మూడు గంటల కరెంటు ఇచ్చేవాళ్లు కావాలా లేదా 24 గంటలు కరెంటు ఇచ్చేవాళ్లు కావాలా ? నిరంతరం నీళ్లు ఇచ్చే వాళ్లు కావాలా లేదా కన్నీళ్లు ఇచ్చేవాళ్లు కావాలా ? కర్నాటక డిప్యుటీ ముఖ్యమంత్రి డీకే శివ కుమార్ వచ్చి ఐదు గంటల కరెంటే ఇస్తామని చెప్తున్నారు. ఐదు గంటల కరెంటు కావాలా లేదా 24 గంటల కరెంటు ఇచ్చేవాళ్లు కావాలా ? రైతు బంధు కావాలా లేదా రాబంధు కావాలా ? అన్న అంశాలపై ఆలోచన చేయాలని కోరారు. రానున్న ఐదేళ్లలో పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం చేపడుతామని తెలిపారు. బోధన్ లో షకీల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

అరాచక శక్తులను వంద మీటర్ల గోతి తీసి పాతి పెడతాం

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

టీ మీడియా, నవంబర్ 26, మహబూబ్ నగర్ : ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజల బతుకులు మారాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని జిల్లాను అభివృద్ధి చేయాలన్న ఇక్కడ ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావాలన్నా, వేలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్నా ఇందిరమ్మ రాజ్యం రావాలని అందుకు కాంగ్రెస్ పార్టీ గెలవాలని టి పి సి సి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తలపెట్టిన కాంగ్రెస్ విజయభేరి జనసభ యాత్రలో భాగంగా ఆయన మహబూబ్ నగర్ పట్టణంలోని గడియారం చౌరస్తాలో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్లో ప్రజల నిర్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లాకు చెందిన తనకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గౌరవంతో పెద్ద పోస్ట్ ఇచ్చిందని దాన్ని నిలబెట్టుకునేందుకు శాయ శక్తుల కృషి చేస్తున్నానని జిల్లా ప్రజలకు వివరించారు. పాలమూరు జిల్లా ప్రజలు నాటిన మొక్కను నరికేందుకు సీఎం కేసీఆర్,కేటీఆర్, హరీష్ రావు తోపాటు జిల్లాకు చెందిన మంత్రి శ్రీనివాస్ గౌడ్ భుజాలపై గొడ్డళ్లు పెట్టుకొని తిరుగుతున్నారని మీరు నాటి నీరు పోసి పెద్దగా చేసిన మహా వృక్షాన్ని కాపాడుకునే బాధ్యత మీ పైనే ఉందని,అందుకు కాంగ్రెస్ పార్టీనీ ఆదరించి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని కోరారు.మహబూబ్నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి గతంలో ఎమ్మెల్యేగా చేసిన అనుభవం అతని కుందని ఎన్నికల్లో 25 వేల పై చిలుకు మెజార్టీతో అతన్ని పాలమూరు జిల్లా ప్రజలు గెలిపించాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పాలమూరులో ఉన్న అరాచక శక్తులను 100 మీటర్ల గొయ్యి తవ్వి పాతి పెడతామని కార్యకర్తలకు ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒబేదుల్లా కొత్వాల్,వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, ఎన్.పి వెంకటేష్,మారేపల్లి సురేందర్ రెడ్డి,అమరేందర్ రాజు,రాఘవేంద్ర రాజు, ఆనంద్ కుమార్ గౌడ్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, బెనహర్, వివిధ విభాగాల అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

28 నుంచి మూడ్రోజులు మద్యం బంద్

ఈసీ ఆదేశాలు

టీ మీడియా, నవంబర్ 26, హైదరాబాద్ : ఈనెల 28నుంచి మద్యం విక్రయాలు నిల్చిపోనున్నాయి. మూడు రోజులముందునుంచే ఎన్నికలు పూర్తయ్యేదాకా బార్లు, మద్యం దుకాణాలు, కల్లు దుకానాలు మూత పడనున్నాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాలు మూడు రోజులపాటు నిల్చిపోనున్నాయి. ఈ నెల 30న పోలింగ్ నేపథ్యంలో 28 సాయంత్రం 5గంటలనుంచి 30వ తేదీ సాయంత్రం 5 గంటలవరకు మద్యం దుకాణాలు సీజ్ చేయాలని ఈసీ నిర్ణయించింది. ఈ మేరకు ఆబ్కారీ శాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఇది తెలంగాణలోని మద్యం ప్రియులకు చేదువార్తే అయినప్పటికీ రాజకీయ పార్టీలు ముందస్తు ఏర్పాట్లు చేసుకున్నాయని ప్రచారం జరుగుతోంది. అధికారికంగా ఈ మూడు రోజులు రాష్ట్రంలో వైన్స్, బార్లు, కల్లు దుకాణాలు బంద్ చేయనున్నారు. ఈనెల 30న పోలింగ్ జరనుండగా.. రెండ్రోజుల ముందే మద్యం దుకాణాలు మూసివేయనున్నారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు లైసెన్స్‌దారులకు ఉత్తర్వులు జారీ చేశారు. ఆదేశాలను ఉల్లఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక తెలంగాణలో పోలింగ్ దగ్గరపడుతుండటంతో ప్రలోభాల పర్వం ఊపందుకుంది. ఓటర్లకు పంచేందుకు భారీగా నగదు, మద్యాన్ని కొందరు అభ్యర్థులు రెడీ చేసుకున్నట్లు తెలిసింది. ఇప్పటికే అవి చేరాల్సిన చోటుకు చేరిపోయాయని.. ఎన్నికలకు ముందురోజు ఓటర్లకు పంచేందుకు అభ్యర్థులు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. గత ఎన్నికలు, ఇటీవల జరిగిన ఉపఎన్నికల్లో మద్యం ఏరులై పారింది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం.. ఈసారి ముందుగానే వైన్స్, బార్లు మూసివేయాలని నిర్ణయం తీసుకుంది. మరోవైపు తెలంగాణ పోలీసులు, కేంద్ర బలగాలు, ఎక్సైజ్ అధికారులు ముమ్మర తనిఖీలు చేస్తున్నారు. ఎక్కడిక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి మద్యం అక్రమ రవాణాను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి ఇప్పటి వరకు రూ. 100 కోట్లకు పైగా విలువైన మద్యం పట్టుబడింది. పోలింగ్ సమయం దగ్గర పడుతుండటంతో పోలీసులు నిఘాను పెంచారుఅక్టోబర్ 9నుంచి శనివారం వరకు రాష్ట్రవ్యాప్తంగా 113.5 లీటర్ల కల్లు, 2,35,839 లీటర్ల మద్యం పట్టుబడింది. వీటి విలువ రూ. 113,94,15,142 గా తేల్చారు.

నీళ్లు ఇచ్చేవాళ్లు కావాలా.. కన్నీళ్లు ఇచ్చేవాళ్లు కావాలా? తేల్చుకోండి

ఎమ్మెల్సీ కవిత

టీ మీడియా, నవంబర్ 26, బోధన్ : నీళ్లు ఇచ్చేవాళ్లు కావాలా లేదా కన్నీళ్లు ఇచ్చేవాళు కావాలా ? అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బోధన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. నవిపేటలో ఎమ్మెల్సీ కవిత. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే షకీల్‌ఖ మద్దతుగారోడ్ షో నిర్వహించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ వచ్చి బిర్యాని, పాన్ తిని వెళ్ళిపోతారని సంచలన వ్యాఖ్యలు చేశారు. గాంధీలు చుట్టపు చూపుగా ఇలా వచ్చిపోతుంటారని అన్నారు. అండగా నిలిచిన ప్రతిసారి తెలంగాణను నిండా ముంచిది గాంధీ కుటుంబం అన్నారు. తెలంగాణకు తీరని మోసం చేసిన గాంధీ కుటుంబం అన్నారు. వందలాది మంది యువతను కాంగ్రెస్ పార్టీ బలి తీసుకుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఆలస్యం కావడంతో అనేక మంది ఆత్మబలిదానాలు అని తెలిపారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో కాంగ్రెస్ చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి ఉన్నప్పుడు ఎప్పుడూ శాంతి భద్రతల సమస్య, కర్ఫ్యూలు, మతకల్లోలాలు ఉండేవని, కానీ గత పదేళ్ల సీఎం కేసీఆర్ పాలనలో ఒక్క శాంతి భద్రతల సమస్య రాలేదని వివరించారు. ప్రస్తుతం తెలంగాణ ప్రశాంతంగా ఉందని, ప్రజలు ప్రశాంతగా జీవిస్తున్నారని చెప్పారు. ప్రశాంతగా ఉన్న తెలంగాణలో చిచ్చుపెట్టాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. రైతు బంధు కావాలా లేదా రాబంధు కావాలా ? అని తెలిపారు. కాంగ్రెస్ మూడు గంటల కరెంటు కావాలా%కా% బీఆర్ఎస్ 24 గంటల కరెంటు కావాలా ? అని ప్రజలను అడిగారు. కాంగ్రెస్ పాలనలో చూసిన దారుణమైన పరిస్థితులు కావాలా ? అని కవిత ప్రజలను అడిగారు. రానున్న ఐదేళ్లలో పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం చేపడుతామని తెలిపారు. బోధన్ లో షకీల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు

కేసిఆర్ తెలంగాణ కోసం చావు నోట్లో తల పెట్టాను అనటం హాస్యాస్పదం

సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

టీ మీడియా, నవంబర్ 26, కొత్తగూడెం : కొత్తగూడెం సీపీఐ కార్యాలయంలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. సీఎం కేసీఆర్ పై తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం చావు నోట్లో తల పెట్టాను అనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఖమ్మం ఆస్పత్రిలో వైద్యం చేయించుకొని జ్యూస్ తాగిన తర్వాత.. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు ఆగ్రహిస్తే మాట మార్చిన విషయం కేసీఆర్ మర్చిపోతే ఎలా అని విమర్శించారు. కేసీఆర్ దీక్షకు సంబంధించి ఖమ్మం పట్టణానికి చెందిన అతని వైద్యుడు గోపీనాథ్ కేసీఆర్ ఎంత నిబద్ధతతో దీక్ష చేసాడో పూర్తి నివేదికను తమకు అందించడం జరిగిందని తెలిపారు.బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒకటే కాబట్టి లిక్కర్ కేసులో కవితను అరెస్టు చేయలేదని సీపీఐ నారాయణ ఆరోపించారు. ఎన్నికల కోడ్ ఉన్నా కానీ.. ఎలక్షన్ కమిషన్ రైతుబంధుకు అవకాశం కల్పించటం బీఆర్ఎస్, బీజేపీ మైత్రికి నిదర్శనమని తెలిపారు. జాతీయ ఎలక్షన్ కమిషనర్ గా గుజరాత్ కు చెందిన మూడో ర్యాంకు వ్యక్తి ఉండటం దీనికి కారణమని పేర్కొన్నారు. మరోవైపు.. గడ్డం వివేక్ బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి రాగానే అవినీతిపరుడై వేలకోట్లు సంపాదించాడా అని ప్రశ్నించారు. అతనిపై ఈడీ, ఐటీ దాడులు.. ఖమ్మంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై ఐటీ దాడులు చేయించడం బీజేపీ, బీఆర్ఎస్ స్నేహాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా.. కొత్తగూడెంలో ప్రజల కోసం పనిచేసే కూనంనేని సాంబశివరావు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ జాతిని ఏకీకృతం చేసిన రోజు నవంబర్ 29

మంత్రి కేటీఆర్

టీ మీడియా, నవంబర్ 26, హైదరాబాద్: తెలంగాణ జాతిని ఏకీకృతం చేసిన రోజు నవంబర్ 29 అని మంత్రి కేటీఆర్ అన్నారు. సమున్నతమైన ఉద్యమ ఘట్టానికి ఆరోజున బీజం పడిందన్నారు. తెలంగాణ జాతి విముక్తి కోసం చావునోట్లో తపెట్టిన నేత కేసీఆర్ అని చెప్పారు. ఆత్మగౌరవ విశ్వరూపం చూపించి.. పట్టుదలతో తెలంగాణ సాధించారన్నారు. ఢిల్లీ మెడలు వంచి కేసీఆర్ తెలంగాణ సాధించారని చెప్పారు. ఢిల్లీ నుంచి గల్లీ దాకా తెలంగాణ కోసం పోరాటం చేశామన్నారు. 14 ఏండ్లుగా నవంబర్ 29న దీక్షా దివస్ జరుపుకుంటున్నామని చెప్పారు. తెలంగాణ భవన్‌లో మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది దీక్షా దివస్‌ను ఘనంగా నిర్వహిస్తామన్నారు. దీక్షా దివస్‌లో తెలంగాణ ప్రజలంతా ఎక్కడికక్కడ పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ శ్రేణులు సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వందలాది తెలంగాణ బిడ్డల బలిదానాలకు కారణమైన కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణకు సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష అని మంత్రి అన్నారు. రైతు బంధు పథకం కేసీఆర్ పేటెంట్ అని చెప్పారు. రైతు బంధు కొత్త స్కీం కాదని.. కొనసాగుతున్న పథకమన్నారు. ఇప్పటికే కొనసాగుతున్న పథకాలకు ఎన్నికల కోడ్ వర్తించదన్నారు. రైతుల ఖాతాల్లో రైతుబంధు పైసలు వేస్తే రేవంత్ రెడ్డి ఎందుకు ఆగమవుతున్నాడని ప్రశ్నించారు. రైతుల పట్ల కాంగ్రెస్‌కు చిత్త శుద్ధిలేదన్నారు. పీఎం కిసాన్ నిధులు ఇస్తే తప్పు లేదుకానీ రైతు బంధు ఇస్తే తప్పా అని ప్రశ్నించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీది అట్టర్ ఫ్లాప్ ప్రభుత్వమని చెప్పారు. ఆ పార్టీని నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. కాలం చెల్లిన కాంగ్రెస్ ఎంతవాగినా లాభం లేదని విమర్శించారు. కర్ణాటక కాంగ్రెస్ నాయకులను తెలంగాణ ప్రజలు పట్టించుకోరని చెప్పారు. రాహుల్ గాంధీ 2014 నుంచి నిరుద్యోగిగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఆయన ఉద్యోగం చేసిన వ్యక్తి కాదని, ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నదీ లేదన్నారు. తాను పరీక్షలు రాశానని, ఇంటర్వ్యూలకు కూడా హాజరయ్యానని చెప్పారు. తెలంగాణ కంటే ఎక్కువ ఉద్యోగాలు భర్తీ చేసిన రాష్ట్రం లేదని, ఉంటే చెప్పాలన్నారు. కర్ణాటకలో ఏడాదిలోపు లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని, ఇప్పటి వరకు అక్కడ ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదని తెలిపారు. బీజేపీకి రాష్ట్రంలో ఒక్క సీటు కూడా రాదని స్పష్టం చేశారు. ఈసారి గోషామహల్‌లో ఆ పార్టీ అభ్యర్థిని ఓడిస్తామని చెప్పారు. గోషామహల్, కరీంనగర్, కోరుట్లలో కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థులను పెట్టిందన్నారు. బీజేపీని నిలువరించే శక్తి కేవలం బీఆర్ఎస్ మాత్రమే ఉందని తెలిపారు. ప్రధాని మోదీని ప్రశ్నించే దమ్ము రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేస్తామన్నారు. ఐటీ దాడులు కేవలం కాంగ్రెస్ నేతలపైనే జరుగుతున్నాయనడం అవాస్తమవని, బీఆర్ఎస్ నాయకులపై కూడా దాడులు జరుగుతున్నాయని చెప్పారు.

కాల్పుల విరమణ ఒప్పందాన్ని అతిక్రమించిన ఇజ్రాయెల్..

వెస్ట్‌బ్యాంక్‌లో ఆరుగురిని కాల్చిచంపారన్న హమాస్

టీ మీడియా, నవంబర్ 26, గాజా: కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ అతిక్రమించిందని హమాస్ ఆరోపించింది. వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయెల్ సైన్యాలు జరిపిన కాల్పుల్లో ఆరుగురు పాలస్తీనియన్లు మరణించారని పాలస్తీనియన్ ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య సుమారు రెండు నెలలుగా జరుగుతున్న యుద్ధానికి ఈ నెల 24న విరామం లభించింది. ఇరుపక్షాలు నాలుగు రోజులపాటు కాల్పులు జరపొద్దని ఒప్పందం చేసుకున్నాయి. దీతో శుక్రవారం నుంచి ఇది అమల్లోకి వచ్చింది. అయితే రెండు రోజులు గడవకముందే ఇజ్రాయెల్ ఆ ఒప్పందానికి తూట్లుపొడుస్తూ.. వెస్ట్ బ్యాంక్‌లోని క్వబాటియా, రమాల్లా, జెనిన్ ప్రాంతాల్లో కాల్పులకు పాల్పడిందని ప్రకటించింది. సైనికుల కాల్పుల్లో మరణించిన వారిలో 25 ఏండ్ల డాక్టర్‌తోపాటు మరో ఐదుగురు ఉన్నారు. ఒక్క జెనిన్‌లోనే నలుగురు చనిపోయారని చెప్పింది. కాగా, అక్టోబర్ 7న ప్రారంభమైన ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో ఇప్పటివరకు 15 వేలకుపైగా పాలస్తీనియనల్లు మృతిచెందగా, 1200 మంది ఇజ్రాయెల్ పౌరులు మరణించారు.

యూనివర్సిటీలో తొక్కిసలాట..

ఈ కార్యక్రమానికి విద్యార్థులు భారీగా హాజరయ్యారు. హఠాత్తుగా వర్షం కురవడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. వర్షం నేపథ్యంలో బయట వేచి ఉన్న వారంతా ఒక్కసారిగా ఓపెన్-ఎయిర్ ఆడిటోరియంలో పరుగులు తీశారు. ఇది తొక్కిసలాటకు దారితీసింది. చాలామంది విద్యార్థులు జారి కిందపడిపోయారు.కొచ్చి యూనివర్సిటిలో తొక్కిసలాట ఘటనపై కోజికోడ్‌లోని ప్రభుత్వ అతిథి గృహంలో శనివారం రాత్రి 8:30 గంటలకు ముఖ్యమంత్రి పినరయి విజయన్ అధ్యక్షతన మంత్రుల అత్యవసర సమావేశం జరిగింది. ఈ దుర్ఘటనపై సీఎం పినరయ్ విజయన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రులందరూ తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ విషాదాన్ని దృష్టిలో ఉంచుకుని సీపీఎం చేపట్టిన నవ కేరళ సదస్సులో భాగంగా ఆదివారం జరగాల్సిన అన్ని ఉత్సవ, కళాత్మక కార్యక్రమాలను రద్దు చేయాలని నిర్ణయించారు.వీడియో చూడండి..కనీసం 64 మంది విద్యార్థులు వివిధ ఆసుపత్రుల్లో గాయాలతో చికిత్స పొందుతున్నారు. కొచ్చిలోని కలమస్సేరి మెడికల్ కాలేజీలో ఇద్దరు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు చనిపోయారని మంత్రి ఎమ్మెస్ జార్జ్ చెప్పారు. "వార్త చాలా దురదృష్టకరం. 46 మందిని గాయాలతో కలమస్సేరి మెడికల్ కాలేజీకి తీసుకువచ్చారు. నలుగురు మరణించారు, వారిలో ఇద్దరు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. వారిలో ఇద్దరు ప్రైవేట్ ఆసుపత్రిలో ఉన్నారు. మిగిలిన ఇద్దరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు" అని ఆరోగ్య మంత్రి తెలిపారు.

ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థిపై దాడి

గాయపడిన విద్యార్థిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. దాడిలో విద్యార్థి కుడి ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిన్నాయని, ఈ దాడి విద్యార్థి మెదడుపై కూడా ప్రభావం చూపిందని డాక్టర్లు తెలిపారు. ఆ తర్వాత విద్యార్థికి ఆపరేషన్ చేశారు. ఈ శస్త్రచికిత్స కోసం వైద్యులకు గంటల సమయం పట్టింది. దాడికి పాల్పడిన అనుమానాస్పద వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు బెంజమిన్ డాడ్జ్ కాలింగ్స్ ఆస్ట్రేలియాలోని లీనా వ్యాలీ నివాసి అని పోలీసులు తెలిపారు. నిందితుడికి 21 ఏళ్ల జైలు శిక్ష పడే అవకాశం. నిందితుడు కాలింగ్స్ కు మేజిస్ట్రేట్ బెయిల్ మంజూరు చేశారు. ఆ తర్వాత డిసెంబర్ 4వ తేదీన కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు. ఆ రోజు నిందితుడు తనపైన వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పాల్సి ఉంది. దాడి చేయడం, తప్పుడు చిరునామా, పేరు అందించడం, పోలీసు అధికారిని ప్రతిఘటించడం, డ్రైవింగ్ వంటి అనేక నేరాలు ఇప్పటికే కాలింగ్స్‌పై నమోదై ఉన్నాయి. నివేదిక ప్రకారం ..కాలింగ్స్‌పై క్రిమినల్ కోడ్ అసాల్ట్ ఆరోపణలున్నాయి. దీనిపై నిందితుడికి గరిష్టంగా 21 సంవత్సరాల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది.

మహానందిలో భక

మానవత్వ పరిమళం ..

- ఎంపీ నామ కళ్లెదుటే రోడ్డు ప్రమాదం..
- స్వంత వాహనంలో క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలింపు

టి మీడియా, నవంబర్ 26, వైరా:

ఎంపీ నామ నాగేశ్వరరావులో మానవత్వం మరోసారి పరిమళి%శీ%చింది. తన కళ్లెదుటే జరిగిన రోడ్డు ప్రమాదానికి చలించిపోయారు. ఉన్న ఫలంగా వెంటనే తను ఉన్న వాహనాన్ని దిగి, అందులో క్షతగాత్రుడిని ఎక్కించి, ఆస్పత్రికి తరలించి, మానవత్వం చూపించిన మెటైన సత్తా ఉన్న రాజకీయ నాయకుడుగా మరోసారి నిరూపించుకున్నారు నామ నాగేశ్వరరావు ..

అసలేం జరిగిందంటే ...

ఎన్నికల ప్రచారాన్ని పురష్కరించుకుని ఎంపీ నామ ఆదివారం ఉదయం ఖమ్మం నుండి మధిర వెళ్తున్న క్రమంలో వైరా పాత సెంటర్ లో ఒక వ్యక్తి టూవీలర్ నడుపుకుంటూ వెళ్తూ ఆకస్మికంగా రోడ్డుపై వాహనంతో సహా కిందపడి, గాయపడ్డారు... అటుగా వెళ్తున్న ఎంపీ నామ తక్షణమే స్పందించి తన స్వంత వాహనం లో క్షతగాత్రుడిని ఎక్కించి, తన సిబ్బందిని పంపించి స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. ఏమాత్రం ఆలస్యమైనా ఇబ్బంది ఏర్పడేది. క్షతగాత్రుడు పొన్నం అప్పారావుది కొణిజర్ల మండలం వాస్తవ్యుడని తెలిసింది..స్థానికులు , బాధిత కుటుంబ సభ్యులు నామ స్పందించిన తీరుకు, మానవత్వానికి అభినందనలు తెలిపి, కృతజ్ఞతలు కూడా తెలపడం గమనార్హం..

యాదవులు ఇచ్చిన మాట తప్పరు

- వారి అభివృద్ధి కి కట్టుబడి ఉన్నాం
- శ్రీహరి కుమార్తెను డాక్టర్ చదివించా
- యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ నామ

టి మీడియా, నవంబర్ 26,ఖమ్మం :

ఏదైనా విషయంలో యాదవ కులస్తులు ఒక మాటిస్తే వెనక్కిపోరు..వారెంత కమిట్మెంట్ తో ఉంటారో నేనలాగే ఉంటా...యాదవుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో కృషి చేశారు.. మీరెంత కమిట్మెంట్ తో ఉంటారో మేమంతే కమిట్మెంట్ తో ఉన్నాం.. యాదవుల కమ్యూనిటీ ఒక మాటిస్తే దానికి ఎంతో కట్టుబడి ఉంటారు...వారి అభివృద్ధి విషయంలో కూడా తానంతే కమిట్మెంట్ తో ఉన్నానని బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలో అఖిల భారత యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం యాదవ కులస్తుల ఆత్మీయ సమావేశం నిర్వహించి, పువ్వాడ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ నా కూతురు చదువుకు నేను డోనేషన్ కట్టలేదు.. కానీ ఇచ్చిన మాటకు కట్టుబడి బాధ్యతతో చిత్తారు శ్రీహరి యాదవ్ కోరిక మేరకు ఆయన కూతురును డాక్టర్ చదివించేందుకు నా సొంత డబ్బులు రూ.20 లక్షలు కట్టి డాక్టర్ చదివించానని గుర్తు చేశారు. ఇప్పుడు ఆమె ఉన్నతస్థానంలో ఉన్నారని చెప్పారు. యాదవ కమ్యూనిటీ భవనానికి హైదరాబాద్ లోనే కాకుండా ఖమ్మం లో కూడా స్థలం, నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అప్పట్లో కూరాకుల నాగభూషణం పదవి విషయంలో సీఎం కేసీఆర్ గారిని ఎంతగానో ఒప్పించామని గుర్తు చేశారు.. వచ్చే ఎన్నికల్లో పువ్వాడను మంచి మెజార్టీతో గెలిపించాలని అన్నారు. బూత్ లో ఎంత మెజార్టీ తీసుకువస్తారో తాను ప్రత్యేకించి, పరిశీలిస్తానని, కేసీఆర్ వద్ద గౌరవం పెంచాలని పేర్కొన్నారు. యాదవులంతా సమైఖ్య%శీ%గా పువ్వాడ అజయ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధి ప్రదాత కేసీఆర్ కు అండగా నిలబడి, ఆశీర్వదించాలన్నారు.కార్యక్రమంలో ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్, చిత్తారు శ్రీహరి యాదవ్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, అఖిల భారత యాదవ్ మహాసభ నాయకులు చిలకల వెంకట నర్సయ్య యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్ తో పాటు భూచక్రం, పగడాల నాగరాజు, బాలరాజు, భిక్షం, సుగుణారావు, శ్రీరాములు, లింగయ్య, కోటయ్య, ప్రభాకర్ యాదవ్, వెంకటేశ్వర్లు, మధు, వెంకన్న, కుటుంబరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మా సమస్యలను పట్టించుకోవాలని ప్రభుత్వానికి నివేదిక

- సమర్పించిన ఆర్ఎంపి, పిఎంపీలు

టీ మీడియా, నవంబర్ 26, రామకృష్ణాపూర్ :

రామకృష్ణాపూర్ లోని ఆర్.ఎం.పి, పి.ఎం.పి లము సుమారుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 1500కు పైగా ఉన్నాము. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం లో జీవో నెంబర్ 1273 ద్వారా శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. తర్వాత స్వరాష్ట్రం కొరకు తెలంగాణ ఉద్యమంలో పోరాడి స్వరాష్ట్రం సాధించుకున్నాం. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మా ఆర్ఎంపి, పిఎంపి లను పట్టించుకునే వారు లేరు ఎన్నికల నేపథ్యంలో మా సమస్యలను పట్టించుకోవాలని గ్రామాల్లో ప్రజలకు ఏ చిన్న అవసరం వచ్చిన ఆపద వచ్చిన మేమున్నాం అంటూ ముందు నిలబడి నిరంతరం సేవలందిస్తున్నాం. మా వైద్యుల గురించి పట్టించుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి.ఈ కార్యక్రమంలో ఆర్మేపి అసోసియేషన్ రామకృష్ణాపూర్ అధ్యక్షులు వోడ్నాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఆనె బుచ్చన్న, ఎం డి. సలీం, సూరిమిల్ల రమేష్, దిడ్డి సత్యనారాయణ, రావిశెట్టి రాజయ్య పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు రిపేర్ చేయించిన కలకోట సర్పంచ్

- యంగల దయామణి

టీ మీడియా, నవంబర్ 26, బోనకల్లు:

బోనకల్ మండలంలోని కలకోట గ్రామపంచాయతీ బస్టాండ్ ఆవరణంలోనూ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఇటీవల సుబాబుల్ లోడు తగలడం వల్ల వైర్లు తెగి పాడైపోయినవి,వాటిని ఆదివారం మధ్యాహ్నం టెక్నీషియన్ చేత పాడైపోయిన కేబుల్ స్థానంలో కేబుల్ ను కెమెరాలను సర్పంచ్ యంగల దయామణి ఏర్పాటు చేయించారు.వీటిని గతంలో పనిచేసిన బోనకల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కవిత సూచనమేరకు పైడిపల్లి కిషోర్ కుమార్ వితరణ ద్వారా సర్పంచ్ ఏర్పాటు చేయించారు.ప్రతిరోజు మోతాదుకు మించిన సుబాబుల లోడ్లు రాకపోకల వల్ల కెమెరాలుకు అనుసంధానించిన కేబుల్ వైర్లు కట్ కావడం ఇబ్బందికరంగా ఉందని, ప్రతినిత్యము ఈ ఏరియా మొత్తము టెరా బైట్స్ కెపాసిటీ గల హార్డ్ డిస్కోసమాచారం నిక్షిప్తమై ఉంటుందని ఆమె అన్నారు.

అభివృద్ధి యజ్ఞం కొనసాగాలంటే బాల్క సుమన్ నిగెలిపించుకుందాం

- డా. రాజా రమేష్

టీ మీడియా, నవంబర్ 26, రామకృష్ణాపూర్ :

క్యాతన్ పల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని ఆర్మే వన్ సుభాష్ నగర్ లో ఆదివారము బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ రాజా రమేష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ వేకటస్వామి స్థానిక సింగరేణి సంస్థను, కార్మికులను గాని ఎప్పుడు పట్టించుకోలేదన్నారు. అన్ని పార్టీలు మారుతూ, పార్టీ కార్యకర్తలను మోసం చేస్తూ కేవలం తన స్వంత లాభాల కోసం ఆస్తులను కాపాడుకోవడం కోసం పార్టీలు మారుతూ ప్రజలను మోసం చేస్తున్నాడని అన్నారు. అలాంటి వ్యక్తికి ఇక్కడ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి తరిమి కొట్టాలని అన్నారు. బాల్క సుమన్ ఉద్యమ కారుడు, విద్యార్థి నాయకుడు, పేద దళిత బిడ్డ ప్రజల సమస్యలు అన్నీ తెలిసిన వ్యక్తి అభివృద్ధి చేస్తూ మన చెన్నూరు నియోజకవర్గాన్ని ముందంజలో నడిపిస్తున్న బాల్క సుమన్ కు ఓటు వేసి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంబగొని సుదర్శన్ గౌడ్,పల్లె నర్సింగ్, సుధాకర్,బిఆర్ఎస్ యూత్ నాయకులు పెరుక క్రాంతి, కడగొండ సాయికుమార్, కుమార్, మెరాజ్, సుజిత్, అశోక్, కాలనీ పెద్ద మనుషులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మర్లపాడు గ్రామంలో కాంగ్రెస్ కి గట్టి షాక్

- కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి చేరిన పలు కుటుంబాలు
- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎంపీ నామ, లింగాల కమల్ రాజు

టీ మీడియా, నవంబర్ 26, మధిర:

మధిర మండలం మర్లపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ నేతలు భారీ షాక్ ఇచ్చారు ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీకి చెందిన 10 కుటుంబాల వారు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారందరికీ బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు,బీఆర్ఎస్ పార్టీలో సభ పక్షనేత నామ నాగేశ్వరరావు తో కలిసి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వారందరూ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు రైతుబంధు,రైతు బీమా, కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,దళిత బంధు,బీసీ బందు,లాంటి సంక్షేమ పథకాలు పాటుగా నిరంతర విద్యుత్ సరఫరా,రైతన్నలకు ఉచిత విద్యుత్ కొనసాగాలంటే మళ్ళీ కేసీఆర్ గెలవాలని అందుకు ఆయనకు మద్దతుగా నిలవాలని పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గెలుపు కోసం బైక్ ర్యాలీ

- నిర్వహించిన ఏఐటీయూసి

టీ మీడియా, నవంబర్ 26, గోదావరిఖని

రామగుండం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గెలుపు కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆధ్వర్యంలో శనివారం రాత్రి గోదావరిఖని భాస్కర్ రావు భవన్ నుండి ప్రధాన రోడ్ల పై బైక్ ర్యాలీ ని నిర్వహించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,కేంద్ర కార్యదర్శి కే.స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు.బైక్ ర్యాలీ అనంతరం వారు మాట్లాడుతూ... బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పది సంవత్సరాలలో కార్మికులకు చేసిందేమి లేదని, పైగా సింగరేణి కి చెందిన సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం పథకాలకు వాడుకుంటూ సంస్థ ను దివాలా తీసారని వారు ఆరోపించారు. ఈ ఎన్నికల్లో మూడో సారి బిఆర్ఎస్ గెలిస్తే కార్మికుల కు, సింగరేణి సంస్థ కు నష్టమని,కనుక ఈ ఎన్నికల్లో సిపిఐ, ఏఐటీయూసీ బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ను గెలిపించాలని, బిఆర్ఎస్ పార్టీ ని ఓడించాలని వారు కార్మికులకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గౌతం గోవర్ధన్,నగర కార్యదర్శి కే.కనకరాజు, నాయకులు సంకే అశోక్,మాదన మహేష్,రంగు శ్రీనివాస్,వెంకట్ రెడ్డి తో పాటు ఆయా గనుల కార్యదర్శులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భయపెడితే భయపడే రోజులు పోయాయి

- అవినీతికి పాల్పడే నాయకులను తరిమి కొట్టాలి
- వనపర్తి నియోజకవర్గ

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డి

టీ మీడియా, నవంబర్ 26, రేవల్లి :

వనపర్తి నియోజకవర్గంలో నియంత పాలనకు చరమగీతం పాడే రోజులు మొదలయ్యాయని భయపడితే భయపడే రోజులకు చెల్లుబాటు అయిందని వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తుడుమేగా రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం గోపాల్పేట, రేవల్లి ఉమ్మడి మండలంలోని ధర్మతాండ, పాటిగడ్డ తాండ, బుద్ధారం,లక్ష్మీ పల్లి తండా, జంప్లతాండ ఆముదాల కుంట తండా, జింకలబీడు తాండ పొల్కేపహాడు కర్ణమయ్యకుంట తండా, గోప్య తండా, లక్ష్మీదేవి పల్లి తాండ, కొత్త తండా, పాత తండా, తలుపునూరు తండా, తలుపునూరు, రేవల్లి, శానాయపల్లి కొత్త బండ రాయపాకుల, గౌరీ దేవి పల్లి, నాగపూర్ కొంకలపల్లి, ఏదుల, చీర్కపల్లి, గొల్లపల్లి, చెన్నారం, కేశంపేట్ట, ఎదుట్ల గ్రామాలలో పర్యటించి తన ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఆయనకు తండాలలోని గిరిజన మహిళలు డప్పు వాయిద్యాల మధ్యన సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పదేళ్ల కాలంలో రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు వారి స్వలాభం కోసం పాల్పడుతూ దేవాలయ భూములను కబ్జా చేస్తూ కనిపించిన గుట్టలన్నింటిని ఖాళీ చేస్తూ సొమ్ము కూడ గట్టుకుంటున్నారని విమర్శించారు. ఈ అరాచక పాలన ఇంకో వారం రోజులు కొనసాగుతుందని వారం రోజుల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అమలు అవుతాయని మహిళలకు నెలకు 2500 ఆర్థిక సహాయం 4000 పెన్షన్ రైతు భరోసా ద్వారా రైతులకు పంట సహాయంగా 15000 రూపాయల ఆర్థిక సహాయం రైతు కూలీలకు నెలకు ?1000 చొప్పున సంవత్సరానికి 12,000 రూపాయలను అందించే అవకాశం. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన నిరుద్యోగ భృతి రైతులకు రెండు లక్షల రుణమాఫీ 200 యూనిట్ల వరకు గృహపకరణానికి ఉపయోగించే విద్యుత్తు ఉచిత విద్యుత్. ఇందిరమ్మ ఇండ్లు ఆరు లక్షల సహాయం లాంటి అనేక పథకాలు అమలు అవుతాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పర్వతాలు పోలికే పహాడ్ మాజీ సర్పంచ్ సత్యశీల రెడ్డి, జయపాల్ రెడ్డి ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ పెద్దలు పార్టీ శ్రేణులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆరుగురు పోలీసులపై సస్పెండ్ వేటు..!

టీ మీడియా, నవంబర్ 26, న్యూఢిల్లీ :

గతేడాది ప్రధాని మోడి పంజాబ్ పర్యటనలో భద్రతా వైఫల్యం ఘటనకు సంబంధించి మరో ఆరుగురు పోలీసులను పంజాబ్ హోంశాఖ సస్పెండ్ చేసింది. సస్పెండ్ అయిన వారిలో ఫిరోజ్‌పూర్ జిల్లా ఎస్పీతోపాటు ఇద్దరు డీఎస్పీలు, ఇద్దరు ఇన్‌స్పెక్టర్, ఎస్సై, ఏఎస్సై ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించి రెండు రోజుల క్రితం అప్పటి ఫిరోజ్‌పూర్ (ప్రస్తుతం ఆయన బఠిండా ఎస్పీ) జిల్లా ఎస్పీని సస్పెండ్ చేసింది. దీంతో మొత్తంగా ఏడుగురు పంజాబ్ పోలీసులపై వేటు పడింది.ఏం జరిగిందంటే %శా%. గతేడాది జనవరి 5 న పంజాబ్‌లో ప్రధాని పర్యటించారు. బటిండా విమానాశ్రయంలో దిగిన ఆయన హెలికాప్టర్‌లో హుస్సేనివాలాకు వెళ్లాల్సి ఉంది. కానీ వాతావరణం అనుకూలించకపోవడంతో ప్లాన్ మార్చుకొని రోడ్డు మార్గంలో ప్రయాణించాలని నిర్ణయించుకున్నారు. అదే సమయంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ %శా% జోరువానలో రైతన్నలంతా ఫ్లై ఓవర్ ను దిగ్బంధించి నిరసన తెలుపుతున్నారు. అయితే వాతావరణం అనుకూలించలేదని నిర్ణయాన్ని మార్చుకొని ఆ ఫ్లై ఓవర్ పై వచ్చిన ప్రధాని కాన్వాయ్ స్మారక చిహ్నం నుండి 30 కిలోమీటర్ల దూరంలో ఉండగానే %శా% అన్నదాతల ఆందోళన చూసి ఆగింది. 20 నిముషాలపాటు కాన్వాయ్ నిలిచింది. ప్రధాని కాన్వాయ్ కు ఆటంకం కలగడం పై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. దీనిపై రాష్ట్రం నుండి తక్షణ నివేదికను కోరింది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. గతేడాది జనవరి 12న సుప్రీంకోర్టు స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేసింది. విచారణ జరిపిన కమిటీ.. పోలీసుల విధి నిర్వహణలో లోపాలున్నట్లు సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించింది. దాని ఆధారంగా పంజాబ్ హోంశాఖ పోలీసు సిబ్బందిపై చర్యలు చేపట్టింది. గతేడాది ప్రధాని మోడి పంజాబ్ పర్యటనలో భద్రతా వైఫల్యం కారణంగా.. మరో ఆరుగురు పోలీసులను పంజాబ్ హోంశాఖ సస్పెండ్ చేసింది.

హర్యానా, అస్సాంలో స్వల్పంగా కంపించిన భూమి..

- 3.0 తీవ్రత

టీ మీడియా, నవంబర్ 26, సోనిపట్:



హర్యానాలోని సోనిపట్‌లో స్వల్ప భూకంపం వచ్చింది. ఆదివారం ఉదయం 4 గంటలకు సోనిపట్‌లో భూమి కంపించింది. దీని తీవ్రత 3.0గా నమోదయిందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ తెలిపింది. భూ అంతర్భాగంలో 5 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని వెల్లడించింది. భూకంపం వల్ల నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదని అధికారులు వెల్లడించారు. అస్సాంలోని దర్రాంగ్‌లో కూడా భూమి కంపించింది. ఉదయం 7.36 గంటలకు 3.0 తీవ్రతతో భూకంపం వచ్చిందని ఎన్‌సీఎస్ తెలిపింది. 22 కిలోమీటర్ల లోతులో కదలికలు చోటుచేసుకున్నాయని వెల్లడించింది.కాగా, ఈ నెల 15న ఫరీదాబాద్‌లో 3.1 తీవ్రతతో భూమి కంపించిన విషయం తెలిసిందే. అదేవిధంగా అక్టోబర్ 3న నేపాల్‌లో 6.2 తీవ్రతతో భారీ భూకంపం వచ్చింది. దీంతో ఢిల్లీ, పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్‌తోపాటు ఉత్తర భారతంలోని పలు ప్రాంతాల్లో ప్రకంపణలు వచ్చాయి.

ఈసీ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన శిక్షలు తప్పవు

- ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోగలరు
- పోలీస్ శాఖ

టీ మీడియా, నవంబర్ 26, రామకృష్ణాపూర్ :

రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆదివారము రెమా రాజేశ్వరి ఐపీఎస్,డిసిపి శ్రీరామ్ నాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఏసీపీ సదయ్య ఆధ్వర్యంలో ప్రజలందరూ తమ ఓటు హక్కుని నిర్భయంగా సద్వినియోగం చేసుకునే విధంగా ఆర్మే 4గడ్డ, అబ్రహంనగర్, అంబేద్కర్ నగర్,రాజీవ్ చౌక్, భగత్సింగ్ నగర్,గంగా కాలనీ, షిర్మే క్వార్టర్స్,సూపర్ బజార్ లలో జార?ండ్ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ తో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు పోలీసు వారి నియమ నిబంధన సూచనలు పాటిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు,తమ ఓటు హక్కును వినియోగించుకుని, పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్మేపి ఎస్సై రాజశేఖర్, తాన్వాజీ మందమర్రి ఎస్సై చంద్రకుమార్,హరిశేఖర్ తో పాటు 90 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని కలిసిన దొంతమాల కిషోర్ కుమార్

టీ మీడియా, నవంబర్ 26, మధిర:

మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఆదివారం నాడు మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిసిన దొంత మాల కిషోర్ (కేకేడి)ఈ కార్యక్రమంలో వివిధ నాయకులు పాల్గొన్నారు

నాయకుల ఉచిత హామీలకు ప్రజలు మోసపోవద్దు

- ఎస్ పి (ఐ) అభ్యర్థి మోతే రాజలింగు

టీ మీడియా, నవంబర్ 26, రామకృష్ణాపూర్ :

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో ఆదివారం సోషలిస్ట్ పార్టీ (ఇండియా) అభ్యర్థి నాయకులు ఉచిత హామీల గురించి మాట్లాడుతున్నారని, హామీలకు ప్రజలు మోసపోవద్దని ఎస్ పి (ఐ) ఎమ్మెల్యే అభ్యర్థి డా. రాజలింగు మోతె, అడ్వకేట్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జ్యోతినగర్, తిలక్ నగర్ తదితర ప్రాంతాల్లో ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలను మభ్య పెట్టడానికి ప్రభుత్వాలు, నాయకులు ఉచిత హామీలను ఇస్తున్నారని, ప్రజలు ఉచిత హామీలను నమ్మి తమ అమూల్యమైన ఓటునుదుర్వినియోగం చేసుకోవద్దని, బాగా ఆలోచించి అగ్గిపెట్ట గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.ఈ ప్రచారంలో పినమల్ల సిద్ధార్థ్, సత్యనారాయణ,దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

టీ మీడియా, నవంబర్ 26, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి పట్టణంలో వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెగా రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని మెగా రెడ్డి సతీమణి మంగంపల్లి సర్పంచ్ శారద వారి కుమారుడు వనపర్తి పట్టణంలో రోడ్ షో నిర్వహించడం జరిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలో వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెగా రెడ్డి సతీమణి మంగంపల్లి సర్పంచ్ శారద వారి కుమారుడు యువకులు వనపర్తి పట్టణ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరూ కలిసి రామాలయం టెంపుల్ లో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం రామాలయం టెంపుల్ నుంచి బస్ డిపో రోడ్డు – టౌన్ పోలీస్ స్టేషన్ ను – కమాన్ చౌరస్తా – గాంధీచౌక్ – పాత బజార్ – హరిజనవాడ కాలనీ నుండి మారెమ్మ కుంట – యూకో బ్యాంక్ చౌరస్తా – అంబేద్కర్ చౌరస్తా – రాజీవ్ గాంధీ చౌరస్తా నుండి స్కానర్స్ కాలేజ్ – కేటీఆర్ నగర్ నుండి మెగా రెడ్డి ఇంటి దగ్గరకు రోడ్ షో నిర్వహించడం జరిగింది. ఈ రోడ్ షోలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ రోడ్ షోలో మెగా రెడ్డి సతీమణి శారద వారి కుమారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరూ కలిసి వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెగా రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని రోడ్ షో ను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా నాయకులు వనపర్తి పట్టణ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ మహిళ దివ్యాంగుల సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ అన్ని వార్డుల అధ్యక్షులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

రెండు కార్లు ఢీ : తప్పిన ప్రమాదం

టీ మీడియా, నవంబర్ 26, మహానంది:

రెండు కార్లు ఢీకొన్న సంఘటన నంద్యాల గిద్దలూరు నల్లమల ఘాట్ రోడ్డులో ఆదివారం చోటుచేసుకుంది.మహానంది మండలం గాజులపల్లి గ్రామ సమీపంలోని అంకిరెడ్డి చెరువు మలుపు వద్ద రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో అందులోని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. నంద్యాల నుంచి మార్కాపురం వెళ్తున్న కారు లారీని తప్పించబోయి అదే సమయంలో మార్కాపురం నుంచి నంద్యాల కు వస్తున్న మరో కారును ఢీకొంది. ఘటన స్థలానికి మహానంది రోడ్డు భద్రత విభాగం సిబ్బంది చేరుకుని విచారణ చేపట్టారు.

స్వతంత్ర అభ్యర్థి వినూత్న ప్రచారం

టీ మీడియా, నవంబర్ 26, లక్షెట్టిపేట :

లక్షెట్టిపేట మున్సిపాలిటీకి చెందిన స్వాతంత్ర అభ్యర్థి హనుమండ్

బీజేపీ అభ్యర్థి అనుజ్ఞారెడ్డిని గెలిపించాలి

టీ మీడియా, నవంబర్ 26, వనపర్తి బ్యూరో :

వనపర్తి నియోజకవర్గంలోఎమ్మెల్యే అభ్యర్థి అనుజ్ఞారెడ్డి ని గెలిపించాలని సుగురు, రంగాపూర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మహిళా మోర్చా అధ్యక్షురాలు వారణాసి కల్పన అనుజ్ఞా రెడ్డి, మాతృమూర్తి అరుణ, సతీమణి స్వాతి, ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ, కార్యదర్శి సుగురు లక్ష్మి పెబ్బేరు మండల అధ్యక్షులు భగవంతు, మాధవరెడ్డి, వెంకట్రామారెడ్డి , నాగరాజు, బిజెపి నాయకులు పాల్గొన్నారు .

రోడ్డు రోలర్ గుర్తు గుర్తుపై ఓటు వేసి వేయించాలి

- ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి గంగవరం రామకృష్ణారెడ్డి

టీ మీడియా, నవంబర్ 26, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని బసవన్న గడ్డ, నంది హిల్స్, ఆర్టీసీ కాలనీ, రామాలయం, ఐజయ కాలనీ, పలు ప్రాంతాల్లో, వనపర్తి ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి, గంగవరం రామకృష్ణారెడ్డి రోడ్డు రోలర్ గుర్తు గుర్తుపై ఓటు వేసి వేయించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన ఓటర్లతో, మాట్లాడుతూ, నిరుద్యోగుల కోసం పోరాడుతున్నానని, వనపర్తికి ఒక సైనిక్ పాఠశాల అవసరమని దాన్ని తీసుకొస్తానని, రైతులకు వ్యవసాయంలో కొత్త వరవడి, తెస్తానని, 100 ఎకరాలను ఒక యూనిట్ గా గుర్తించి, వారికి బౌండరీలు ఏర్పాటు చేస్తానని, కొత్త వ్యవసాయ క్షేత్రాలను నిర్మిస్తామని ఆయన అన్నారు, ఆయన వెంట ఆనంద్ హరీష్ రెడ్డి వంశీధర్, నిత్య నాయక్, లలిత మేరీ, శివ లీల, సంధ్య మంజుల సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ లో చేరిన రజకులు

టీ మీడియా, నవంబర్ 26, పెబ్బేరు:

పెబ్బేరు పట్టణ కేంద్రంలోని రజక కులస్తులు ఆదివారం బీఆర్ఎస్ లో చేరారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, సింగల్ విండో చైర్మన్ గౌని కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణంలోని ఒకే కుటుంబానికి చెందిన 25మంది రజకులకు పార్టీ కండువా కప్పి మంత్రి నిరంజన్ రెడ్డి బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. రాష్ట్రానికి కేసీఆర్ చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని, వనపర్తి జిల్లాకు నిరంజన్ రెడ్డి చేసిన సేవలను గుర్తుంచుకొని ఆయన అఖండ మెజార్టీతో వనపర్తి ఎమ్మెల్యేగా గెలుపొందాలని, వనపర్తికి చేసిన అభివృద్ధి కి ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు రజక కులస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు శ్రీకాంత్, గౌరవాధ్యక్షులు పి సురన్న, రాజు, బాలయ్య, పార్వతి, చంద్రకళ, తిరుపతమ్మ, కృష్ణమ్మ, రాముడు, చంద్రశేఖర్, దస్తగిరి, సురేష్, రాములు, వీరస్వామి, జయన్న, చంద్రుడు, బాలరాజు, కాసిం, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ లో కొనసాగుతున్న భారీ చేరికలు

టి మీడియా, నవంబర్ 26, హుజూర్ నగర్ రూరల్ :

హుజూర్నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని హుజుర్ నగర్ మండలం, అమరవరం గ్రామానికి చెందిన హుజూర్నగర్ వైస్ వైసీపీ సింగతల సైదమ్మ ఆదినారాయణ రెడ్డి,గరిడేపల్లి మండలం, బొలిశెట్టివారి గూడెం గ్రామం నుంచి 20 కుటుంబాలు నేరేడుచర్ల మున్సిపాలిటీ విద్యానగర్ కాలనీ నుంచి 10 కుటుంబాలు,మఠంపల్లి మండలం, మేళ్లచెరువు మండలం, యతిరాజపురం తండా నుంచి 10 కుటుంబాలు, మేళ్ళ చెరువు మండలం వెల్లటూరు నుంచి ఆరు కుటుంబాలు, గరిడేపల్లి మండలం, వెలిదండ గ్రామం నుండి గులాబీ దళం లో యూత్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేయడమైనది. ఈ సందర్భంగా వారికి, పార్టీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మెడిక్యూర్ హాస్పిటల్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

టీ మీడియా, నవంబర్ 26, మహానంది:

మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ రమేష్ ఎంబిబిఎస్ అధ్యక్షతన ఆదివారం నంద్యాల మెడిక్యూర్ హాస్పిటల్ వారి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో దాదాపు 150 మంది ప్రజలు వైద్య సేవలు వినియోగించుకున్నారు.ఈ శిభిరంలో పాల్గొన్న వారికి బీపీ, షుగర్ ,గుండె వ్యాధి, మోకాళ్ళ నొప్పులు సంబంధిత సమస్యలకు ఉచితంగా బీపీ, షుగరు, ఈసీజీ మరియు బిఎండి పరీక్ష (ఎముకల సాంద్రత పరీక్ష) నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.అలాగే చిన్న పిల్లలలోను కడుపులో నొప్పికి, సీజనల్ జ్వరాలకు,దగ్గు, అయాసనికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.ఉదయ బిందు, డాక్టర్.సునీల్ బాబు, డాక్టర్.శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్.రమేష్, నంద్యాల మెడికూర్ హాస్పిటల్ మేనేజింగ్ పార్టనర్ మసూల్దార్ అబ్దుల్ రహమాన్, హస్పిటల్ సిబ్బంది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బిజెపి లోకి భారీ చేరికలు

టి మీడియా, నవంబర్ 26, నేరేడు చెర్ల :

హుజూర్ నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. మండలంలోని చిల్లేపల్లి గ్రామానికి చెందిన 50 మంది యువకులు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి చల్లా శ్రీలత రెడ్డి బిజెపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి పార్టీలో చేరిన వారిలో కుంచం సైదులు,పల్లపు సతీష్,సైదులు, ఓర్సు శ్రీను,సోమయ్య, వినయ్,జాని,కొండ అంజయ్య, శ్రీను లు ఉన్నారు. ఈ సందర్భంగా చల్ల శ్రీలత మాట్లాడుతూ.. బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి కష్టాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు.

రెండోవ మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజెషన్ విజయవంతం

టీ మీడియా, నవంబర్ 26, వనపర్తి బ్యూరో :

వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం లో రెండోవ మైక్రో అబ్జర్వర్ల ర్యాండమై జెషన్ విజయవంతం అయిందని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. నవంబర్ 30 నాడు జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు మైక్రో అబ్జర్వర్ లను వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్(శనివారం) ఐ డి ఓ సి లోని కలెక్టర్ చాంబర్ లో ఆన్లైన్ వెబ్ ద్వారా ర్యాండ మైజెషన్ పూర్తి చేశారు. దీంతో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి మైక్రో అబ్జర్వర్లు కేటాయింపు పూర్తి అయినట్లు వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. నియోజవర్గంలో మొత్తం 79 పోలింగ్ లొకేషన్లో. 20 శాతం అదనపు అబ్జర్వర్ లతో కలుపుకొని 95 మంది మైక్రో అబ్జర్వర్లు ఎంపికైన సిబ్బందికి త్వరలోనే మరో విడత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చిత్రంలో వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి ప్రతి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్. వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్ తిరుపతి రావు. ఈ. డి. య%శీ% విజయ్. వనపర్తి జిల్లా కలెక్టరేట్ ఏవో భాను ప్రకాష్. ర్యాం డ మై జెష న్ ఉన్నారు.

మంత్రి సమక్షంలో పార్టీలో చేరికలు

టీ మీడియా, నవంబర్ 26, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రం లోని మంత్రి నివాస గృహంలో 19 వ వార్డు కు చెందిన నాయకుడు మురళి సాగర్ ఆధ్వర్యంలో గోనగండ్ల రవి కుమార్ నాయుడు తో పాటు 30 మంది బిజెపి నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ విఫలమైంది

- మంత్రి పువ్వాడ

టీ మీడియా, నవంబర్ 26, ఖమ్మం బ్యూరో :

అటు దేశంలోగానీ, ఇటు రాష్ట్రంలోగానీ అసలు కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ విమర్శించారు. అలాంటి ఆ పార్టీ నేతలు ఇక ప్రజలకేం గ్యారెంటీలిస్తారని ఎద్దేవాచేశారు. దేశాన్ని అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. ప్రజలు 11 సార్లు అవకాశం ఇచ్చినా వారికి పావలావంతు కూడా మేలు జరగలేదని ధ్వజమెత్తారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ నేతలు ఇప్పుడు తాము అభివృద్ధి చేస్తామంటూ ముందుకు వస్తుండడం విడ్డూరంగా విమర్శించారు. గత 11 పర్యాయాల్లో చేయని అభివృద్ధిని ఇప్పుడెలా చేస్తారంటూ ప్రజలు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలో ఆదివారం పర్యటించిన ఆయన.. 4, 5, 6 డివిజన్లలో నిర్వహించిన రోడ్ షోల్లో మాట్లాడారు. అభివృద్ధికి మారుపేరుగా నిలిచింది బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనని స్పష్టం చేశారు. అందులో భాగంగానే నేడు తెలంగాణను అభివృద్ధిలో దేశంలోనే అగ్రభాగాన నిలిపిన ఘనతను సొంతం చేసుకుందని అన్నారు. ఇక్కడి ప్రజల అవసరాలు, కష్టాలు తెలిసిన తన వల్లనే ఖమ్మం ఇంతలా అభివృద్ధి చెందిందని స్పష్టం చేశారు. అయితే, ఖమ్మం అభివృద్ధి అతడి వల్లనేనని కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకుంటుండడం సిగ్గుచేటని అన్నారు. 30న జరిగే ఎన్నికల్లో తనకు అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు.

కాంగ్రెస్ లో చేరిన వ్యక్తిపై బాల్క సుమన్ అనుచరుల దాడి

టీ మీడియా, నవంబర్ 26, రామకృష్ణాపూర్ :

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని అబ్రహం నగర్ లో బిఆర్ఎస్ కౌన్సిలర్ రేవెల్లి ఓదెలు అన్న కొడుకులు రేవెల్లి వెంకటేష్ ,రాకేష్ లు ఇద్దరు కలిసి శనివారం రాత్రి కాంగ్రెస్ లో చేరిన బాలకృష్ణపై దాడి చేయడం జరిగింది. ఈ సంఘటనపై కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీ మాట్లాడుతూ బాల్క సుమన్ అనుచరులు ఆయన అండతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు బాలకృష్ణ పై దాడి చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరకుండా ఉండడానికి బాల్క సుమన్ అనుచరులు బాలకృష్ణకు రెండు లక్షల రూపాయల నగదు ఆఫర్ చేశారని చెప్పాడు. నగదును తిరస్కరించినందుకు , కాంగ్రెస్ పార్టీలో చేరినందుకే నాపై దాడి చేశారని బాలకృష్ణ తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలోని కార్యకర్తలు అందరూ కాంగ్రెస్ పార్టీ లోకి రావడం తట్టుకోలేకనే ఓడిపోతాననే భయంతో ఇలాంటి అరాచకాలకు బాల్క సుమన్ పాల్పడుతున్నాడని గడ్డం వంశీ తెలిపారు. ప్రజలందరూ బాల్క సుమన్ తీరుని గమనిస్తున్నారు. ప్రజలకు నీ మీద ఉన్న భయం పోయిందని నీకు కచ్చితంగా ఓటమి తప్పదని, ఈ సందర్భంగా చాలెంజ్ చేశారు. ప్రజలు భయపడవద్దని అండగా మేము ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో అబ్దుల్ అజీజ్, యాకూబ్ ఆలీ, పల్లె రాజు, ఏఐటీయూసీ వాసిరెడ్డి సీతారామయ్య, సత్యపాల్,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్ మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం

టీ మీడియా, నవంబర్ 26, ఖమ్మం రూరల్ :

ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ల లో పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రచారం అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల తరువాత పాలేరు నియోజకవర్గంలో ప్రతి దళితుని కి దళిత బంధు ఇస్తామన్నారు.అహంకారం పాలేరు ప్రజల ముందు పనికిరాదని ఆయన తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి నువ్వు బిఆర్ఎస్ నాయకుల నాలుక కోయగలవేమో మవాళ్ళు పీకేలు కోయగలరు. అది మన సంస్కృతి కాదు, హంకారం పాలేరు ప్రజల ముందు పనికిరాదన్నారు. రాజకీయ స్వార్థం కోసం గొడవలు సృష్టించి అమాయకులను బలి చేయవద్దన్నారు. ప్రజలు మనవాళ్ళు వాళ్లు ఓటు ఎవరికి వేయాలో వారికే వేస్తారు. అమాయక ప్రజలను రెచ్చగొట్టోద్దు,పిచ్చి మాటలు మానుకోవాలన్నారు. కొంతమంది రాజకీయ స్వార్థం కోసం గొడవలు సృష్టించి అమాయకులను బలి చేస్తున్నారని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మ్యానిఫెస్టోలో పెట్టిన పథకాలన్నీ అమలు చేస్తామని చెప్పారు.ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపేందర్ రెడ్డి కోరారు.

న్యుమోనియా కేసుల వ్యాప్తి

- రాష్ట్రాలకు కేంద్రం కీలక మార్గదర్శకాలు

టీ మీడియా, నవంబర్ 26, న్యూఢిల్లీ :

చైనాలో న్యుమోనియా కేసులు విపరీతంగా పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆస్పత్రుల్లో మౌలిక వసతులు సిద్ధం చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ఎలాంటి పరిస్థితి ఎదురైనా అధిగమించేందుకు సన్నద్ధంగా ఉండాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు సూచించింది. చైనాలో న్యుమోనియా కేసులు ప్రబలుతుండటంతో అప్రమత్తంగా ఉండాలని, ఆస్పత్రుల్లో తగిన ఏర్పాట్లకు సంబంధించి సమీక్షించాలని రాష్ట్రాలను కోరింది. కాగా, గత కొన్ని రోజులుగా చైనాలో న్యుమోనియో తరహా కేసులు విపరీతంగా నమోదవుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. చైనాలోని ఆసుపత్రులన్నీ రోగులతో కిటకిటలాడుతున్నాయని, రోగ లక్షణాలు న్యుమోనియాను పోలి ఉన్నాయని కథనాలు వచ్చాయి. చైనా ఆసుపత్రుల్లో ఈ తరహా లక్షణాలతో చేరుతున్న వారిలో పిల్లలే అత్యధికంగా ఉన్నారని సమాచారం. మరోవైపు చైనాలో కొత్త రకం వైరస్ వ్యాపించిందనే వార్తలను డ్రాగన్ తోసిపుచ్చింది. ఇవి సీజనల్ శ్వాసకోశ సమస్యేలనని చైనా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇక చైనాలో న్యుమోనియా తరహా కేసుల తీవ్రతను గమనిస్తున్నామని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ వెల్లడించారు. ఈ విషయంలో కేంద్రం అప్రమత్తంగానే ఉందని స్పష్టం చేశారు. చైనాలో న్యుమోనియా కేసుల ఉద్ధృతిని ఐసీఎంఆర్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ నిశితంగా పరిశీలిస్తున్నట్టు వివరించారు. ఏదేమైనా భారత్‌కు న్యుమోనియా ముప్పు తక్కువేనని కేంద్రం ప్రకటించడం కొంత ఊరట కలిగిస్తోంది.

బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

టీ మీడియా, నవంబర్ 26, వనపర్తి బ్యూరో :

వనపర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గెలుపు కొరకు గోపాల్ పేట్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పూరి సురేష్ శెట్టి ఆధ్వర్యంలో 18 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కారు గుర్తుపై ఓటు వేయాలని సూచించారు . అభివృద్ధి కొనసాగాలంటే కారుకే ఓటేయాలని రెండవసారి కూడా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని గెలిపించి మన గోపాల్ పేట్ మండలము లోని అనేక గ్రామాలకు అనేక సంక్షేమ పథకాలు అందే విధంగా ఆయన సహకారాన్ని తీసుకోవాలని వారు అన్నారు మండలంలోని పలు గ్రామాలలో కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతు బీమా,సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ది చేకూరింది అన్నారు. అదే కాకుండా ఇప్పుడు కెసిఆర్ బిఆర్ యస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతుబంధు16,000 కెసిఆర్ బీమా ఇంటింటికి ధీమా పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఎల్ఐసి ఇన్సూరెన్స్ ద్వారా బీమా సౌకర్యం సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 3000 రూపాయలు వంటగ్యాస్ 400 రూపాయలకే అందిస్తామని ఆసరా పెన్షన్లు పెంచుతామని ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అన్ని పథకాల పెంపు విషయాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించడం జరిగింది ప్రతి ఒక్కరు తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని అలాగే కొనసాగించాలంటే మళ్ళీ తెలంగాణ ప్రభుత్వంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంటేనే అది సాధ్యమవుతుందని వివరించారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి మీరందరూ గెలిపించాలని కోరారు. శివ శంకర వరప్రసాద్, నరేష్,అంజి, భాను ప్రకాష్, ధర్మ తేజ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దివస్

టీ మీడియా, నవంబర్ 26, లక్షెట్టిపేట :

లక్షెట్టిపేట పట్టణంలో స్థానిక అంబేద్కర్ భవన్ లో ఈ రోజు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా యువజన సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ సమాజంలోని వివిధ రకాల పౌరుల హక్కులను రక్షించడం కోసమే రాజ్యాంగం రాయబడిందని పేర్కొన్నారు.నేటి పాలకులు సక్రమంగా అమలు చేయడం లేదని వాపోయారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దమ్మ నారాయణ,జిల్లా నాయకులు శనిగారపు లింగన్న, మండల నాయకులుబైరం రవి, లింగంపల్లి వెంకటేష్,ఆకనపల్లి శిల్పాతి,దిలీప్,పట్టణ నాయకులు తొగరి రాజు, అల్లంపల్లి రమేష్, గుత్తికొండ శ్రీధర్,సుంచు రమేష్, కల్లేపల్లి విక్రమ్,దర్శనాల నవీన్, లింగంపల్లి సుధాకర్,మామిడి సందీప్,న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు దొండ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ కేసీఆర్ మేనిఫెస్టో ప్రచారం

టీ మీడియా, నవంబర్ 26, పెబ్బేరు:

పెబ్బేర్ పట్టణ కేంద్రంలో వివిధ వార్డులలో ఆదివారం ఇంటింటికి కేసీఆర్ మేనిఫెస్టో ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా పట్టణ కేంద్రంలోని 2వ వార్డు కౌన్సిలర్ అక్కమ్మ, పట్టణ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డులోని ప్రజలకు కేసీఆర్ మేనిఫెస్టో గురించి, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తికి చేసిన సేవలు, జరిగిన అభివృద్ధి గురించి వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. ఆసరా పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి, కేసీఆర్ కిట్లు, అమ్మ ఒడి, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతుబంధు, రైతు బీమా, గ్రామాలలో సిసి రోడ్లు మొదలైన అభివృద్ధి పనుల గురించి అవగాహన కల్పించారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాకముందు ఉన్న అభివృద్ధి, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి గురించి స్పష్టంగా వార్డులోని ప్రజలకు కౌన్సిలర్ అక్కమ్మ, శ్రీధర్ రెడ్డి వివరించారు. జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, అర్హత లేని వారికి ఓటు వేసి గెలిపిస్తే.. మన అభివృద్ధిని మనమే కోల్పోయినట్లని ప్రజలకు సూచించారు. కష్టసుఖాల్లోనూ ఆపద్బాంధవుడిలా ఆదుకునే నిరంజన్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని, కారు గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో వనపర్తి ఎమ్మెల్యేగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని గెలిపించుకుందామని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బాబు, గోవర్ధన్ రెడ్డి, వీరబోజాచారి, సర్వా రెడ్డి, భారతి, వార్డు ప్రజలు పాల్గొన్నారు

శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శతదీపోత్సవం

టీ మీడియా, నవంబర్ 26, మహానంది:

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం కార్తీక పౌర్ణమి సందర్భంగా శతదీపోత్సవాలను శ్రీ సేవ సమితి కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు భార్గవ్ ఆచార్యులు వేదోక్తంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గర్భగుడిలో గణపతి పూజతో పాటు పలు రకాల పూజలు నిర్వహించారు.శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కి తొలి హారతినిచ్చి ఆహ్వానించారు. గ్రామంలోని భక్తులు తరలివచ్చి ధ్వజ స్థంభం వద్ద శత దీపాలు వెలిగించి,జన్మ సార్థకత కోసం కార్తీక దీపారాధన చేసారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

టీ మీడియా, నవంబర్ 26, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి పట్టణంలో వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెగా రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని మెగా రెడ్డి సతీమణి మంగంపల్లి సర్పంచ్ శారద వారి కుమారుడు వనపర్తి పట్టణంలో రోడ్ షో నిర్వహించడం జరిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెగా రెడ్డి సతీమణి శారద వారి కుమారుడు యువకులు వనపర్తి పట్టణ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరూ కలిసి రామాలయం టెంపుల్ లో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం రామాలయం టెంపుల్ నుంచి బస్ డిపో రోడ్డు – టౌన్ పోలీస్ స్టేషన్ ను – కమాన్ చౌరస్తా – గాంధీచౌక్ – పాత బజార్ – హరిజనవాడ కాలనీ నుండి మారెమ్మ కుంట – యూకో బ్యాంక్ చౌరస్తా – అంబేద్కర్ చౌరస్తా – రాజీవ్ గాంధీ చౌరస్తా నుండి స్కాలర్స్ కాలేజ్ – కేటీఆర్ నగర్ నుండి మెగా రెడ్డి ఇంటి దగ్గరకు రోడ్ షో నిర్వహించడం జరిగింది ఈ రోడ్ షోలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా నాయకులు వనపర్తి పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అపార జ్ఞాపక శక్తి కలిగిన గుగ్గిళ్ళ దివ్యమూర్తి

టీ మీడియా, నవంబర్ 26, నేలకొండపల్లి:

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామానికి చెందిన గుగ్గిళ్ల దివ్యమూర్తి వేలకు పైగా ఫోన్ నెంబర్లు ఆధార్ కార్డు నెంబర్లు చూడకుండా చెప్పగలడు. ప్రపంచ దేశాల పేర్లు క్షణాల్లో చెప్పగలడు.అపరిమితమైన అమితమైన అమోఘమైన జ్ఞాపకశక్తికి పలువురు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.ఇతను 2,500 పైన పుస్తకాలు చదివి నేటి పిల్లలకి ఆదర్శంగా ఉన్నాడు.ఏ విషయం గురించి అడిగిన అనర్గళంగా అర్థగంటపైన మాట్లాడగలడు.ఇతను కొత్త విషయాలు నేర్చుకోవడంలో ఎప్పుడూ ఆసక్తి కనపరిచేవాడు రాజకీయరంగం సినీ రంగం క్రీడారంగం వ్యవసాయ రంగం అర్థశాస్త్రం గణిత శాస్త్రం తదితర అనేక రంగాల గురించి చూడకుండా అనర్గళంగా చెప్పగలడు. ఇంకా ఇతను ప్రత్యేకత గురించి చెప్పాలంటే చాలా విషయాలు ఉన్నాయి ఇతను ఏదైనా విషయాన్ని చూస్తే క్షణాల్లో గుర్తుపెట్టుకోగలడు ఇతనికి గతంలో జరిగిన అనేక పోటీ పరీక్షల్లో జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకొని 28 అవార్డులు సంపాదించాడు ఇతనికి జ్ఞాపకశక్త